


"ఇకనేం! ఇంక ఆ అన్నయ్య గారు కాస్తా వచ్చిన తరవాత మేం కన్పించనే కన్పించం!"

భానుమూర్తి మాటలతో ఈ లోకంలోకి వచ్చిపడింది సుగుణ.

వెంటనే తన పరధ్యానానికి సిగ్గుపడి,

"ఇప్పుడే కాఫీ తెస్తానుండండి"

అంటూ వంటింట్లోకి పరుగెత్తింది.

• • •

పరంధామయ్యగారు ఆ ఊర్లో బ్రతికిచెడ్డవాడు. ఒకానొకప్పుడు ఒక్క వెలుగు వెలిగినా, పరంధామయ్యగారి భార్య మహాలక్ష్మమ్మ ఆ యింటినుండి ఎప్పుడైతే శాశ్వతంగా వెళ్ళిపోయారో అప్పుడే ఆ యింటి లక్ష్మికూడా ఆమెని అనుసరించింది. వెళ్ళుతూ వెళ్ళుతూ మహాలక్ష్మమ్మగారు పసికందులు రమణని, సుగుణని పెంచి పెద్దచేసి అభివృద్ధిలోకి తీసుకురావల్సిన భారాన్ని పరంధామయ్యగారికి విడిచి మరీ వెళ్ళారు.

ఆ పసికందుల పోషణలో భార్యావియోగాన్ని మరవడానికి ప్రయత్నించేవారు పరంధామయ్యగారు. వారికేలోపం రాకుండా తల్లీ, తండ్రీ తానే అయి పెంచారు. వారు అడిగిన దాన్ని ఎప్పుడూ కాదనలేదు. వారు కోరినదాన్ని తెచ్చివ్వడంలో ఒక్కొక్కప్పుడు తాహతుకు మించిన ఖర్చులే చేసేవారు. దాంతో పరిస్థితి మరింత చితికింది.

పిల్లలు పెరిగి పెద్దవారయ్యారు. ఆ అన్నా చెల్లెళ్ళ అన్యోన్యత చూసి పరంధామయ్యగారు తెగ మురిసిపోతూండేవారు. వారిద్దరు చెట్టాపట్టా లేసుకుని స్కూలుకు పోతూంటే, చనిపోయిన భార్య తనకు చెప్పచెప్పిన పనిని సక్రమంగా నిర్వర్తించగల్గుతున్నాననే ఆత్మ సంతృప్తితో కళ్ళు తుడుచుకునేవారు పరంధామయ్యగారు.

పరంధామయ్యగారిల్లు ఊరిచివర్న ఉంది. అందుచేత రమణ, సుగుణలతో ఆడుకుందుకు జతగాళ్ళు ఎవ్వరూ వచ్చేవారుకాదు. వారిద్దరే జంటగా ఆడుకునేవారు. రమణ కొద్దిగా బాధపడితే సుగుణ మనస్సు విలవిలలాడిపోయేది. వాడికి ఏదైనా దెబ్బ తగిలితే తనకే తగిలినంతగా బాధపడేది. ఒక్కొక్కప్పుడు రమణే దురుసుగా సుగుణని చీదరించుకునేవాడు కాని సుగుణమాత్రం రమణని వదిలి వుండేది కాదు.

పరంధామయ్య గారు పిల్లల పెంపకంలో చాలా జాగ్రత్త తీసుకున్నారనే చెప్పాలి. వారికి దురలవాట్లేవీ అబ్బకూడదనే ఉద్దేశంతో సాయంకాలాలు వారికి గొప్ప గొప్ప వారి జీవిత చరిత్ర లన్నీ కథలుగా చెప్పేవారు. ఏవేవో ఆదర్శాలంటూ నూరి పోసేవారు.

వాటి ఫలితంగానే రమణ కాలేజీలో చేరిన సంవత్సరమే అతి గారాబంగా పెరిగిన పిల్లలకి సహజంగా అబ్బే దురలవాట్లేమీ అబ్బకపోయినా, ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ ఒక ఆదర్శవంతమైన జీవితం గడపాలని ఏవో పగటికలలు కంటూండేవాడు.

ముందు అది వేళకాయంత వెర్రి అనుకున్నారు కాని అదే పెరిగి పెద్దదై రమణ మెదడంతా ఆక్రమించుకుంది. తత్ఫలితంగానే ఒక శుభముహూర్తాన చదువుకు స్వస్తి చెప్పి ఇల్లు విడిచి వెళ్ళిపోయాడు రమణ. వెళ్ళుతూ వెళ్ళుతూ,

'తనకేవో ఆశయా లున్నాయని, వాటి సాధనకు తగిన అవకాశాలు ఈ బీదరికంలో లభ్యం కావని, వాటిని సాధించుకుని ఒక ఆదర్శమూర్తిగా తిరిగిరమ్మని తనని ఆశీర్వదించమని' ఒక ఉత్తరం పరంధామయ్యగారికి విడిచి వెళ్ళాడు.

ఊహించని ఈ అఘాతానికి పరంధామయ్యగారు తట్టుకోలేక పోయారు. దాని నుంచి కోలుకోకుండానే పెళ్ళికి ఎదుగుతూన్న సుగుణని ఈ లోకంలో విడిచి తను పరలోకానికి దారి చూసుకున్నారు.

ఏం చెయ్యాలో ఏమిటో దిక్కు తెలియని స్థితిలో ఉన్న సుగుణని చేరదీసి ఆదరించారు, పరంధామయ్యగారి ప్రాణస్నేహితులు, రిటైర్డు హెడ్‌మాస్టరు రాఘవయ్యగారు. ఏ బంధాలు లేని రాఘవయ్యగారికి ఈ క్రొత్త అనుబంధం ఒక వింత అనుభూతిని కలిగించింది. 'రామా! కృష్ణా!' అనుకుంటూ తన జీవితపు చివరి దశలో భగవంతుని పిలుపుకోసం ఎదురుచూస్తూ నిశ్చింతగా కాలం వెళ్ళబుచ్చుతూన్న రాఘవయ్యగారు, ఇప్పుడు భగవంతుడే దిగివచ్చినా పెళ్ళీడుకొచ్చిన సుగుణని ఒక అయ్య చేతిలో పెట్టేవరకు ఒక్క అంగుళం కూడా కదలకూడదనుకుని, మంచి సంబంధంకోసం ప్రయత్నాలు చెయ్యడం ప్రారంభించారు.

వెదకబోయిన తీగ కాలికి తగిలినట్టు అయన్నే వెదుక్కుంటూ వచ్చాడు భానుమూర్తి ఒక రోజు. ఆ రోజు రాఘవయ్యగారు ఉదయమే చెప్పులు తొడుక్కుని, భుజంమీద కండువా వేసుకుని ఎక్కడికో బయల్దేరబోతూండగా ఆయన ఇంటిముందు ఒక రిక్షా ఆగింది.

• • •

'సుగుణా! నువ్వట్లా ఆలోచిస్తూ కూర్చుంటే అయినట్లే. త్వరగా


రెడీకావాలి. అవతల ట్రెయినువచ్చే వేళ అయింది.'

భానుమూర్తి మాటలతో మళ్ళా ఈ లోకంలోకి వచ్చింది సుగుణ.

"ఇప్పుడే వస్తున్నానండి!"

అని కొద్ది క్షణాల్లో డ్రెస్ చేసుకుని వచ్చి కారులో కూర్చుంది.

కారు డ్రైవు చేస్తున్న భాను



మూర్తి మనస్సు కూడా సుగుణ మనసు లాగే గతాన్ని త్రవ్వుతూంది! జరిగిన సంఘటనలన్నీ కళ్ళ ముందు తిరుగుతున్నాయి.

ఆరోజు భానుమూర్తికి బాగా జ్ఞాపకం. అదే సుగుణని చూడ్డానికి వెళ్ళినరోజు. ఆ రోజు ఉదయమే అతడు రాజమండ్రిలో బయల్దేరాడు. గోదావరిమీద ప్రయాణం చేయడం అతని కదే మొదలు. లాంచీ కేబిన్లో కూర్చుని బయటుకు చూస్తూండి పోయాడు. దూరంగా ఏటి గట్టు వంకర్లు తిరుగుతూ వయ్యారంగా వెనక్కి వెళ్ళిపోతూంది దాని వెనుకగా దట్టంగా ఉన్న కొబ్బరిచెట్లమధ్య నుంచి మేమూ ఉన్నామన్నట్టు అక్కడక్కడ గుడిసెలు తొంగి చూస్తున్నాయి. గోదావరి నీటిలోంచి చేపలు అప్పుడప్పుడు ఎగిరి పడుతున్నాయి. అప్పుడే లోక సంచారానికి బయల్దేరుతున్న బాలభానుని అరుణ కిరణాలలో ఉండుండి మెరుస్తున్న ఆ మత్స్యకన్యలు అతనికి ఏవేవో వింత అనుభూతులు కల్గించాయి.

అతడు ఒంటరిగా చేసిన ప్రయాణాలు వేళ్ళపై లెక్కపెట్టవచ్చు. పుట్టినప్పుడే తల్లి దండ్రులను కోల్పోయిన భానుమూర్తి మేనమామ అండదండలలో పెరిగాడు. యుక్తవయస్సు వచ్చిన తరువాత, అతడి ఆస్తిపాస్తులన్నీ అతనికి వప్పచెప్పి, తన దారిని తను చూసుకున్నాడుఅతని మేనమామ.

అతడికి కూడా రమణలాగే ఉన్నత ఆశయాలున్నాయి. దానికి కారణం అతడి సంపద, వెనుక తన గురించి అనుకునేవా రెవరూ లేక పోవడమే కారణాలు. రమణ గాథ అంతటిని విన్న తరువాత అతని హృదయం జాలితో నిండిపోయింది. సుగుణ అందచందాలను గుణగణాలను రమణ ద్వారా విన్నాడు. తత్ఫలితంగానే సుగుణని చూడ్డానికి రాఘవయ్యగారి ఎడ్రను తీసుకుని బయల్దేరాడు. తన జీవితంలో ఒక మంచి పని చేయబోతున్నాననే భావన కల్గగానే అతడికి మొట్టమొదటిసారిగా కించిత్ గర్వం కల్గింది.

బొబ్బర్లంకలో బయల్దేరిన బస్సు పొదలాడ వచ్చేసరికి ఇంజను చెడిపోయి ఆగిపోయింది. అక్కడ ఒకే ఒక రిక్షాలో సోంపల్లి చేరుకున్నాడు. సోంపల్లి వచ్చేసరికి తొమ్మిదయింది.

సోంపల్లి చాలా చిన్న ఊరు. అడపాతడపా పట్నంలో డాక్టరు కోర్సు చదువుతున్న ఆ ఊరి కరణంగారి అబ్బాయి శలవులకు యింటికి వచ్చినప్పుడు తప్ప ఆ ఊళ్ళో రిక్షా బెల్లు వినబడడం చాలా అరుదు. అందులోను రిక్షా తన యింటిముందు ఆగేసరికి రాఘవయ్యగారికి మరింత ఆశ్చర్యం కల్గింది. 'రాఘవయ్యగారిల్లు ఇదేనాండి' అంటూ రిక్షా దిగాడు భానుమూర్తి.

'అవును బాబూ! ఇదే; లోపలికి

రండి' అంటూ రాఘవయ్యగారు లోపలికి నడిచారు.

సూటుకేసు హాలులో పెడుతూ.

'నా పేరు భానుమూర్తి, నేనూ రమణా స్నేహితులం' అన్నాడు భానుమూర్తి. ఆ మాటతో ఆ ఇంట్లో కలగబోయే పరిణామం ఊహించుకుంటూ.

'సుగుణా! ఇలారా!'

అంటూ గావుకేకె పెట్టారు రాఘవయ్యగారు.

వంటింట్లోంచి సుగుణ హాల్లోకి పరిగెత్తుకు వచ్చింది. ఆమెకు భానుమూర్తి మాటలు వినిపించాయి. హృదయం ఒక్కమాటు కొట్టుకోవడం ఆగినట్లయింది. తన చెవులను తానే నమ్మలేకపోయింది.

రాఘవయ్యగారు ఏదో అడుగుతున్నారు.

'చెప్పు నాయనా! రమణ ఎట్లా ఉన్నాడు? ఎక్కడ ఉన్నాడు? ఏం చేస్తున్నాడు?'

ఆయన ఇక మాట్లాడలేకపోయాడు. కంఠం పూడుకుపోయింద.

భానుమూర్తికి మాత్రం ఇవేమీ వినిపించడం లేదు. సుగుణ ముఖంలోకి చూస్తున్నాడు.

వెల్లువలు వెల్లువలుగా వస్తున్న కన్నీటికి ఆనకట్ట కట్టడానికి విఫల ప్రయత్నం చేస్తోంది సుగుణ. ఆమె ముఖంలో ఎన్నెన్నో ప్రశ్నలు, ఏదో ఆరాటం.

ప్రాణానికి ప్రాణంగా పెరిగిన అన్నయ్య ఇల్లు విడిచి వెళ్ళగా, ఉన్న ఒక్క ఆధారమయిన తండ్రీ శాశ్వతంగా దూరం కాగా, అనాథగా పరుల పంచన పెరుగుతున్న ఆ ముద్దుల చెల్లెలి అప్పటి హృదయాంతర్గత భావాల్ని భానుమూర్తి స్పష్టంగా ఆమె ముఖంలో చదువగలిగాడు.

'సుగుణంటే మీరే ననుకుంటాను. నా పేరు భానుమూర్తి. మీ అన్నయ్య రమణ, నేను ప్రాణ స్నేహితులం.'

కన్నీళ్ళతో సుగుణ బుగ్గలు తడిసిపోతున్నాయి.

'నేను రాజమహేంద్రవరం నుంచి వస్తున్నాను. రమణకి మొన్ననే ట్రాన్స్ఫరయింది. ఇప్పుడు ఏలూరులో వుంటున్నాడు. అతడి ఆఫీసు—'

'అన్నయ్య ఎట్లావున్నాడు?'

---

● ఏదో వుత్తరం దొరక్క ఇంట్లో అందరిమీద విసుక్కుంటూన్న తండ్రి :

'నిన్న వచ్చిన వుత్తరం ఇవాళ కనపడదు. ఈ ఇల్లు మరీ ఆఫీసులాగా తయారయింది.'

— ఎస్. రాధాకృష్ణమూర్తి

ఎక్కడున్నానరే, ఏం చేస్తున్నానరే! పుట్టినప్పుడే తల్లిదండ్రులను కోల్పోయి, ఒంటరిజీవితం గడుపుతూ అక్కచెల్లెళ్ళ అనురాగానికి, అన్నదమ్ముల అభిమానానికి నోచుకోని భానుమూర్తి హృదయాన్ని కలచివేసింది ఆ ప్రశ్న.

అక్కడికి వచ్చేముందు రమణ తమ అన్నాచెల్లెళ్ళ తీయని అనుబంధాన్ని కమ్మని జ్ఞాపకాలతో వర్ణించినా అంతగా నమ్మలేకపోయాడు, కాని ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నాడు. భానుమూర్తి కళ్ళు చెమర్చాయి.

రాఘవయ్యగారు కళ్ళజోడు తీసి కళ్ళు తుడుచుకుంటూ సుగుణ వైపు తిరిగి అన్నారు.

"అమ్మా! సుగుణా! అతడు ఎప్పుడనగా బయల్దేరాడో ఏమో! ముందు వంట ప్రయత్నాలు చూడు. తర్వాత సావకాశంగా మాట్లాడుకోవచ్చు. ఈలోపుగా స్నానం చేసి వస్తాడు."

"అట్లాగే బాబయ్యా!"

అంటూ కళ్ళు తుడుచుకుని వంటింట్లోకి వెళ్ళిపోయింది సుగుణ.

"పిచ్చిపిల్ల! అన్నయ్యగూర్చి పలవరించని క్షణమే లేదు."

ఆమె వెళ్ళినవైపే చూస్తూ నిట్టూర్చారు రాఘవయ్యగారు.

సుగుణ ఏ పనీ సరిగ్గా చెయ్యలేకపోయింది. అన్నయ్య గురించి తెలుసుకోవాలని ఆమె మనస్సు తహ తహ లాడిపోతూంది. దాన్ని భానుమూర్తి గమనించాడు.

భానుమూర్తి స్నానంచేసిన తరువాత రాఘవయ్యగారితో భోజనానికి కూర్చున్నాడు. ఒక ముద్దనోట్లో పెట్టుకుని, "ఏమండీ రాఘవయ్యగారూ! మీకు అన్నిట్లోనూ ఉప్పు ఎక్కువగా ఉండాలాండీ?"

అన్నాడు భానుమూర్తి.

రాఘవయ్యగారు అర్థంచేసుకుని నవ్వేరు. సుగుణ తన పరధ్యానానికి సిగ్గుపడింది.

భోంచేసిన తరువాత భానుమూర్తి ప్రక్క మీద వ్రాలాడు. అలా కళ్ళుమూసుకోగానే అతని మనస్సును ఆలోచన్లు చుట్టుముట్టాయి.

"తను ఇక్కడకు వచ్చింది సుగుణని చూడటానికి. కాని ఈ పరిస్థితిలో తను పెండ్లిచూపులకు వచ్చినట్లు చెప్పడమెట్లాగో తెలియడంలేదు. అందుకనే వచ్చేటప్పుడు రమణ దగ్గర నుంచి 'కాండక్టు సర్టిఫికేట్' లాంటి ఒక ఉత్తరం, తామిద్దరు కలిసి తీయించుకున్న ఒక ఫోటో కూడా తీసుకు వచ్చాడు. కాని వివాహ ప్రసక్తి తీసుకురావడానికి బిడియపడుతున్నాడు.

అయినా వారేమంటారో! అంతకు ముందు పరిచయం లేని, ముక్కూ ముఖం ఎరుగని ఒక వ్యక్తిని వివాహమాడడానికి సుగుణ ఒప్పుకుంటుందో లేదో!

తన ఆలోచనలు ఒక దరికి రాకుండానే ఆ మర్నాడు, ధైర్యం చేసి రాఘవయ్యగారి ఎదుట అసలు విషయం కదిపాడు. రాఘవయ్య గారు ముందు ఆశ్చర్యపోయారు. ఆ తరువాత సుగుణతో సావకాశంగా ఆ విషయాన్ని ప్రస్తావించారు

సుగుణ బిత్తరపోయి చూసింది రాఘవయ్యగారి వైపు. కొన్ని క్షణాలు ఇద్దరూ మాట్లాడలేదు.

'ఆలోచించుకో అమ్మా! బాగా ఆలోచించుకునే నీ నిర్ణయం చెప్పు'

అని రాఘవయ్యగారు బయటకు వచ్చెయ్యబోయారు.

'లేదు బాబయ్యగారూ! పెద్దలు మీరు. మీ కంటే నా బాగోగులు చూచేవారు ఎవరు? మీ అభిప్రాయమే నా అభిప్రాయం' అంది సుగుణ.

రాఘవయ్యగారు సుగుణ తల నిమురుతూ కాస్సేపుండిపొయ్యారు.

'నాకు తెలుసమ్మా నీవట్లా అంటావని. కాని అతడితో జీవితాంతం సుఖదుఃఖాలలో పాలు పంచుకోవలసిన దానివి నువ్వు. న్ను ఒక అయ్యచేతిలో పెట్టడం వరకే మా బాధ్యత. అందుచేత జాగ్రత్తగా ఆలోచించి మరీ నిర్ణయించుకో. నిన్న మొన్నటివరకు అతడెవరో మనకి తెలియదు. అతడి స్వభావ మెటువంటిదో మన కెటువంటి అభి యం లేదు. మనకు అతడు యోగ్యుడుగానే కన్పించవచ్చు. కాని లోకులు కాకులమ్మా!'

అంటూ ఆగారు రాఘవయ్య గారు.


'బాబయ్యగారూ! అన్నయ్య అభిప్రాయంమీద, మీ నిర్ణయం మీద విశ్వాసం, గురి నా కెప్పుడూ ఉన్నాయి.' అంది సుగుణ దృఢంగా.

ఆ తర్వాత కొన్నాళ్ళకే భానుమూర్తి సుగుణని రిజిస్టరు మారేజి చేసుకున్నాడు.

వివాహానికి రమణ రాలేక పోయాడు ఏదో ఆఫీసు పనుల మీద. తను రాలేనందుకు విచారాన్ని వ్యక్తపరుస్తూ సుగుణకు ఒక ఉత్తరం వ్రాశాడు.

'చెల్లీ! సుగుణా!'

భానుమూర్తిని నేను బాగా ఎరు



గుదును. కడు యోగ్యుడు. అతడి ఆశయాలకు అభిరుచులకు అను గుణంగా నడుచుకుంటూ, సహన సౌశీల్యాలకు మారుపేరుగా, పుట్టి నింటికి, మెట్టిన ఇంటికి పేరు ప్రతి ష్ఠలు తీసుకరా తల్లీ! ఆ తకంటే నే కోరేదేమీ లేదు. నే నెక్కడ ఉన్నా, ఎట్లా ఉన్నా నీకు నా ఆశీ స్సులు ఎప్పుడూ ఉంటాయి.

మీ దాంపత్యం కలకాలం మూడు పువ్వులు ఆరు కాయ లుగా సాగిపోవాలని భగవంతుని ప్రార్థిస్తూ,

ఆశీస్సులతో,

మీ అన్నయ్య రమణ'

ఆ ఉత్తరాన్ని పదే పదే చదువు కుని అన్నయ్యకు మనస్సులోనే నమస్కరించింది సుగుణ.

మరికొన్నాళ్ళు ఆ ఊర్లోనే ఉండి, ఇక శలవు లేదంటూ సుగుణని తీసుకుని రాజమహేంద్రవరం ప్రయాణమయ్యాడు భానుమూర్తి.

కాపరానికి వచ్చిన తరువాత చాలామార్లు రమణకి ఉత్తరాలు వ్రాసింది ఒక్కమారు వచ్చి చూచి పొమ్మని. ఎప్పుడూ ఏదో పని ఉందనో, తీరిక చిక్కడం లేదనో, ఇన్‌స్పెక్షన్ అనో ఏదో సాకు చెబుతూ రాసేవాడు.

చాలామార్లు భానుమూర్తిని కూడా అడిగింది ఒక్కసారి ఏలూరు వెడదామని. అతడు కూడా అవే సాకులు చెప్పి తప్పించుక తిరిగేవాడు. పెళ్ళయి రెండేళ్ళయినా రమణ ఒక్కమారయినా రాలేదు. బాబు పుట్టినప్పుడు కూడా ఏవేవో ప్రెజెంట్సు పంపిస్తూ తను ఏదో క్యాంపుకు వెళ్ళవలసి ఉందని అందు చేత రాలేనని వ్రాశాడు. సుగుణకి చాలా కోపం వచ్చింది. అందుకనే బారసాలకైనా రాకపోతే తనమీద మీద ఒట్టేనని గట్టిగా వ్రాసింది. అనుకున్నట్లుగానే జవాబు వచ్చింది. ఆ రోజు పదిగంటల బండిలో వస్తు న్నట్లు.

● ● ●

కారు స్టేషన్ సమీపించడం, రైలుకూత వేసి ఆగటం ఒక్కసారే జరిగాయి. సుగుణకు అన్నయ్యను చూడాలన్న ఆతృత ఎక్కువై పోతూంది గబగబా కారు దిగి ప్లాట్‌ఫారం మీదకు యించు మించుగా పరుగెత్తింది. కారు పార్కు చేసి తనుకూడా స్టేషనులోకి వెళ్ళాడు. భానుమూర్తి గుంపును తోసుకుంటూ సుగుణని అందుకో డానికి ప్రయత్నిస్తూనే పెట్టెలలో నుండి దిగుతున్న జనాన్ని ఒక కంట గమనిస్తున్నాడు. అతని మనస్సులో అనేక అనుమానాలు మొలకెత్తు తున్నాయి. వాళ్ళన్నయ్యని చూసి సుగుణ ఏమనుకుంటుంది? ఎంతో వైభవంగా ఊహించుకున్న అన్న య్యను మాసిన బట్టల్తో అతి సామా న్యుడుగా చూసి తట్టుకోగలదా?

ఎంతో ఆతృతగా పెట్టె లన్నీ వెతుకుతున్న సుగుణని

"సుగుణా! ఏమిటి, మీ అన్నయ్యని యిక్కడ పెట్టుకుని ఎక్కడకు పోతున్నావు?"

అని భానుమూర్తి కేక వేశాడు.

సుగుణ గిరుక్కున వెనక్కు తిరిగి అటు పరుగెత్తింది.

'ఏడీ అన్నయ్య! వచ్చారా!'

ఆమె కళ్ళల్లో సూటు బూటులో దర్జాగా ఠీవిగా ఒక చేత్తో సూట్‌కేసుతో రమణ మెదులుతున్నాడు.

"ఏమిటల్లా చూస్తున్నావు? ఇడుగో" అంటూ ప్రక్కనే ఉన్న రమణని చూపించాడు భానుమూర్తి. సుగుణ నిశ్చేష్టయైపోయింది.

ఈ లోకంలో భానుమూర్తిని మినహాయించి తన శ్రేయస్సును కోరే ఒకే ఒక వ్యక్తి, తన సుఖ సౌఖ్యాలను కాంక్షించి భానుమూర్తి వంటి సద్గుణాల ఖనిని తనకు భర్తగా ప్రసాదించిన ఆరాధ్య దైవం, ఉన్నత ఆశయాలతో ఇల్లు విడిచి పట్టుదలతోను, కృషితోను, వానిని సాధించి తిరిగి వచ్చిన ఆదర్శమూర్తి, చకోర పక్షిలా కానిన్నాళ్ళగా ఎదురు చూసిన తన అన్నయ్య రమణ ఇప్పుడు తన ఎదుటే నిలబడి ఉన్నాడు.

కాని తను ఊహించినట్లుగా సూటు బూట్లలో కాదు, చింపిరిబట్టలలో, మాసిన గడ్డంతో సంస్కార రహితమైన జుట్టు సర్దుకుంటూ నిలబడ్డాడు రమణ.

సుగుణ స్తంభించిపోయింది. ఆమె మెదడు మొద్దుబారిపోయింది. ఆలోచించడానికి, ఊహించడానికి నిరాకరించింది.

"కులాసాగా ఉన్నావా అమ్మా!"

అని అడిగిన రమణకేం సమాధానం చెప్పిందో ఏమో!

కారు ఇల్లు చేరింది.

ఇంట్లోకి వస్తూనే,

"మీ రిద్దరూ మాట్లాడుకుంటూ ఉండండి. నే నిప్పుడే స్నానం చేసి వస్తాను."

అంటూ భానుమూర్తి సబ్బు తువ్వాలు తీసుకుని బాత్ రూం వైపుకు వెళ్ళిపోయాడు.

కొద్ది క్షణాలు ఇద్దరూ మాట్లాడలేదు. రమణే ముందు మాట్లాడాడు.

"అమ్మా! పెద్ద ఆఫీసరుగా ఊహించుకున్న నీ అన్నయ్యను ఇట్లా చూడడానికి సిగ్గుపడుతున్నావా అమ్మా!"

దుఃఖంతో అతడి కంఠం బొంగురుపోయింది.

"అన్నయ్యా!"

బావురుమంటూ రమణ గుండెల మీద వ్రాలిపోయింది సుగుణ.

"ఎంతమాట అన్నావు అన్నయ్యా! నీకున్న ఉన్నత ఆశయాలు లేకపోయినా, ఒక స్త్రీకి వుండవలసిన మమతా మమకారాలు, నీ చెల్లెలి ననిపించుకుందుకు తగిన మానవత ఇంకా చచ్చిపోలేదన్నయ్యా!"

వెక్కుతూ రమణ భుజాలు తడి పేస్తూంది సుగుణ.

"నాకు తెలుసమ్మా! నీ హృదయం నాకు పూర్తిగా తెలుసు."

అంటూ సుగుణ తల నిమురుతూ కన్నీళ్ళు కార్చాడు రమణ,

భానుమూర్తి స్నానం చేసి వచ్చాడు.

హాలులో అపూర్వమైన ఆ దృశ్యం చూచి అతడి కళ్ళు చెమర్చాయి.

జ్ఞానం తెలిసొచ్చిన తర్వాత అంతో ఇంతో ఉన్నస్థితిలో, తనంటే ప్రాణాలిచ్చే తండ్రిని చెల్లెలిని విడిచి, ఏవో ఆదర్శాలంటూ ఉప్పి గంతులేసి జీవితంలో ఓడిపోయి ఇప్పుడు బీదరికం చవి చూస్తున్న రమణ, తనకు లోకజ్ఞానం తెలిసొచ్చే సరికి ఏమీ లేని స్థితి అయినా అప్పటి వరకు అజపజా లేని అన్నయ్య పంపిన మాట మీద మంచి ధైర్యంగా జీవితంలో ముందడుగు వేసి. ఇప్పుడు ఐశ్వర్యం చవిచూస్తున్న సుగుణ, ఈ ఇద్దరే తనకు బంధువులైనా మిత్రులైనా.

కళ్ళు తుడుచుకుంటూ,

"సుగుణా! ముందు వంటసంగతి చూడు." తర్వాత మాట్లాడుకోవచ్చు."

అన్నాడు భానుమూర్తి.

"అట్లాగేనండి!" అంటూ రమణ చేతిలోనుండి సంచీ తీసుకుని ఇంట్లోకి వెళ్ళింది సుగుణ.

"ముందు మేనల్లుణ్ణి చూపించండి."

అంటూ ఉయ్యాలవైపుకు నడిచాడు రమణ.

భోజనాలయిన తరువాత అందరూ హాల్లో కూర్చున్నారు

కొద్ది క్షణాలు ముగ్గురూ ఏవో ఆలోచనల్లో మునిగిపోయి ఎవ్వరూ మాట్లాడలేదు. సుగుణకంతా అయోమయంగా ఉంది. నిజమే తను రమణను పెద్ద ఆఫీసరుగా ఊహించింది. భానుమూర్తి కూడా అట్లాగే చెప్పాడు. మరి ఇదేమిటి!

సుగుణ మనసులోని భావాల నర్థంచేసుకున్న రమణే మొదలు పెట్టాడు.

---

● "మొన్ననగా పనిలో చేరావ్. అప్పుడే నిన్నెందుకు తీసేశాడు మీ మేనేజరు?"

"అంతా పనిచేస్తుంటే మా మేనేజరు కూచ్చుని కర్రపెత్తనం చేస్తుంటాడు."

"చేస్తే నీకేం?"

"ఏంలేదు, అంతా నేనే మేనేజర్ని అనుకుంటుంటే ఆయనికి కోసంవచ్చి నన్ను పొమ్మన్నాడు."

'ఎన్నెన్నో సినిమాలు చూశాను కాలేజీలో చేరిన సంవత్సరం, ఎన్నో కథలు చదివాను. అన్నిటిల్లోను ఏదో ఒక ఆదర్శం. ఒక కథలో ధనవంతుడైన ఒక యువకుడు ఒక పేద యువతిని ప్రేమించి పెళ్ళి చేసుకుంటాడు, ఒక సినిమాలో ఒక ధనవంతుడు బీదసాదలకు ఎన్నో సహాయాలు చేస్తాడు. ఇంకో సినిమాలో ఒక గొప్పడాక్టరు ఉచితంగా వైద్యంచేసి ప్రజల ఆదరాభిమానాలు చూరగొంటాడు. ఇంకో దాంట్లో ఇంకోటి. మరో దాంట్లో మరోటి. ఇట్లా ఎన్నెన్నో.

ఇవన్నీ తారకలుగా మినుకు మినుకుమంటూ నా ఊహాపథంలో నిల్చిపొయ్యాయి. వాటి ఫలితంగానయితేనేం, నాన్నగారి ఉద్బోధల ఫలితంగానైతేనేం, ఒక లక్ష్యమంటూ లేకుండా ఏదో చెయ్యాలని గ్రుడ్డిగా ఇల్లువిడిచి వెళ్ళాను.

ఎన్నో ఊళ్ళు తిరిగాను. ఆ ఉద్యోగం ఈ ఉద్యోగం చేసి మెల్లిగా కూడబెట్టటం మొదలెట్టాను. చేతిలో ఉన్నంతకాలం, ఎంతమందికో చిన్న చిన్న సహాయాలు చేశాను. ధనరూపంగానైతేనేం, వస్తురూపంగానైతేనేం, నాకు చేయగల్గినంత చేసేవాణ్ణి. ఎందరినో కష్టాల్లో ఆదుకున్నాను.

ఊళ్ళో ఎక్కడ తోరణం కట్టినా నేనే తయారు. ఒక సభ అవనీ, ఒక పండగఅవనీ, ఒక ఊరేగింపవనీ నాకు తోచిన సహాయం నేను చేసేవాణ్ణి. ఎవరింట్లోనైనా ఏదైనా పెళ్ళి అయితే నాకే సంబంధం లేకపోయినా వెళ్ళి నా నెత్తిన వేసుకుని తిరిగేవాణ్ణి.

ఇంతా చేస్తే, దీనివల్ల ప్రతిఫలమేమీ ముట్టకపోగా, అంత పని చేయించుకుని, నా వెనకనే నన్నొక అమాయకుడి క్రింద జమకట్టి...

"పాపం ఒత్తి గాడిదలా పని చేస్తాడు." అని హేళనగా వెకవకా నవ్వేవారు.

నేనొక మంచి పని చేశానని కొంత సంతృప్తి కలిగినా, ఈ మాటలతో నా మనస్సు చివుక్కుమనేది.

చేసే పనులన్నీ నేను పొందే సత్కారాలు సన్మానాలు మరొకరు. ఇవన్నీ చూసి నా గుండె తరుక్కుపోయేది. తిరిగి ఇంటికి వెళ్ళిపోదామనిపించేది. కాని వెంటనే, సమాధాన పడేవాణ్ణి.

"నా మనస్సుకు సంతృప్తిగా ఉంటే అంతేచాలు. ఏదో ప్రతిఫలం ఆశించి కాదుకదా ఇదంతా చేస్తూంట."

కాని రోజులు గడుస్తున్నకొద్దీ నాలో నైరాశ్యం పెరుకపోసాగింది. ఒక వ్యక్తి ఒక మంచిపని చేసినా, లేక ఏదో ఒక పని కష్టపడిచేసినా, దానికి ప్రతిఫలం ఏదో ఒక రూపంగా, మాటరూపంగానైనా సరే ఆశిస్తాడు. ఎదుటి వ్యక్తి, 'నువ్వు చేసిన పని మంచిపనోయ్' అన్నా, "పాపం కష్టపడి పని చేశా

వోయ్!' అన్నా ఒక్కమాట చాలు మనస్ఫూర్తిగా అంటే ఆ వ్యక్తి ఏను గెక్కినంత సంబర పడతాడు. పొగడ్తగాగాని సానుభూతిగాగాని అన్న ఆ ఒక్క మాట చాలు, అదే లభ్యంగానినాడు ఆ వ్యక్తిలో నిరాశ నిస్పృహలు పేరుకపోయి ఇంకేపని చేయడానికైనా ఉత్సాహం చూపడు.

నా విషయంలో అదే అయింది. ఆ రోజుల్లోనే విన్నాను నాన్నగారు పోయినట్లు అప్పుడే మొట్టమొదటి సారిగా. నేను ఇల్లు విడిచి రావడం ఎంత అవివేకము, అనాలోచిత మైనదో తెలిసొచ్చింది.

రాఘవయ్యగారు నిన్ను చేర దీశారని విని ఆయన సహృదయతకు మనస్సులోనే జోహార్లర్పించాను. తిరిగి ఇంటికి రావాలనిపించినా, ఉద్యోగం సద్యోగంలేని నేనుకూడా ఆయన కొక బరువు కావడం ఇష్టం లేక ఆ ప్రయత్నం విరమించు కున్నాను.

తిరిగి తిరిగి చివరకు భాను మూర్తిగారి కంపెనీలో గుమాస్తాగా చేరాను.

భానుమూర్తిగారు సత్ప్రవర్త నులు, ఉత్తమ ఆశయాలు కలవాడు. ఆయన ఆఫీసులో తరతమ భేదాలు లేకుండా అందరూ కలసి మెలసి పనిచేసేవారు. కొద్ది రోజుల్లోనే నాకు భానుమూర్తిగారికి పరిచయం అయింది.

సాధించడానికి అవకాశాలు లేని ఆశయాలున్న నాకు, ఆశయాలతో బాటు వాటి సాధనకు కావలసిన అవకాశాలున్న భానుమూర్తిగారికి పరిచయం అయి, అభివృద్ధి కావ డంలో ఆశ్చర్యం లేదు. ఆఫీసరు, గుమాస్తా అనే భేదం లేకుండా కలసి మెలసి తిరిగేవాళ్ళం. మన నులు విప్పి మాట్లాడుకునే వాళ్ళం. ఆయనకి అప్పుడే చెప్పాను నా గురించి. మన కుటుంబగాధ అంతా వినిపించాను. ఆయన అంతా శ్రద్ధగా, ఆసక్తిగా విన్నారు. పూర్తిగా విని సానుభూతి చూపిం చారు.

ఆ తరువాత కొన్నాళ్ళవరకు మేము ఎప్పుడు కలుసుకున్నా మన కుటుంబం గురించి, ముఖ్యంగా నీ గురించి అడుగుతూ వచ్చారు. ఒకరోజు సాయంకాలం ఎప్పటి లాగే మేము గోదావరి గట్టుకు షికారుకు వెళ్ళాము. నేను ఏవో ఆఫీసు విషయాలు మాట్లాడు తున్నాను. ఆయన పరధ్యాన్నంగా వింటున్నారు. అట్లా నడుస్తూ

వెంపరాల కామేశ్వరీదేవి

## పోటీదార్లకు మనవి

"జ్యోతి" మాసపత్రిక కళాశాలల, విశ్వవిద్యాలయాల విద్యార్థినీ, విద్యార్థుల నిమిత్తం "చిన్న చిన్న కథల పోటీ" నిర్వహిస్తున్నది. దీనిలో పాల్గొనేవారు ఈ క్రింది నిబంధనలు పాటించ గోరుతున్నాము.

1. కథలు "జ్యోతి"లో రెండు మూడు పేజీలకు మించరాదు.

2. స్వకపోల కల్పితమైన స్వతంత్ర రచనలే పంపించాలి.

3. పమ పూర్తిపేరు, చదువుతున్న తరగతి, కాలేజీ, లేక విశ్వవిద్యాలయం పేరుతో సహా పూర్తి చిరునామా జత పరచాలి.

4. ప్రతినెల 1వ తేదీ వరకు అందిన రచనలనే ఆ పైనెల సంచికలో పోటీకి పరిగణిస్తాము.

5. బహుమతి పొందిన రచనలు త్రిప్పి పంపబడవు. అందుచేత స్టాంపులు పంపించ నవసరంలేదు. రచనల విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు పరుపబడవు.

6. కవరు మీద "జ్యోతి, చిన్న చిన్న కథల పోటీకి" అని స్పష్టంగా వ్రాయాలి.

7. రచనలను పంపవలసిన చిరునామా "ఎడిటర్," జ్యోతి, సచిత్ర మాసపత్రిక, విజయవాడ-2".

8. రూ. 50 లు ప్రథమ బహుమతి, రూ. 25 లు చొప్పున రెండు ద్వితీయ హుమతులు.

లాంచీల రేవుదాకా వచ్చాము. ఇక వెనక్కి తిరుగుదా మనుకున్నంతలో భానుమూర్తిగారు హఠాత్తుగా అన్నారు,

'ఒక్క విషయం అడుగుతాను రమణా! ఆలోచించి చెప్పు. సూటిగా అడుగుతాను మరేమను కోకు.'

ఒక్క క్షణం ఆగి తిరిగి అన్నారు

'నేను మీ సుగుణని వివాహం చేసుకోవా లనుకుంటున్నాను. నీ అభిప్రాయం ఏమిటి?'

నేను దిమ్మెరపోయాను. ఆయన వేళాకోళంగా అన్నారేమోనని తేలికగా నవ్వెయ్య బోయాను కాని ఆయన,

'లేదు రమణా! నేను సీరియస్‌గానే చెబుతున్నాను.'

ఆనేసరికి నాకు మతిపోయినంత పనయింది. నా అంతస్థెంత? ఆయనతో బాంధవ్యం నాకు కలలో కూడా ఊహించలేనిది. నేను మన గాథ నంతటినీ ఆయనకు వినిపించినది ఆయననుండి జాలి, సానుభూతి ఆశించే తప్ప మరే ఉద్దేశం మనసులో ఉంచుకుని కాదు. ఆయన ఆశయాలు నాకు తెలుసు. అయినా, నేను జీవితంలో ఒకసారి ఓడినవాణ్ణి కావడం మూలాన ఆయనకు నచ్చ చెప్పడానికి ప్రయత్నించాను. మనది చాల బీదకుటుంబమనిన్నీ, ఏదో సానుభూతితోను, ఉదారతతోను ఈ నిశ్చయానికి రావద్దనిన్నీ, ఆశ

సిద్ధించిన తరువాత కూడా వాటిని నిలబెట్టుకోడానికి తగిన చిత్తశుద్ధి మనో దార్ఢ్యం లేకపోతే అది మూణ్ణాళ్ళ ముచ్చటే అవుతుం దనిన్నీ, అందుచేత మరొక్కమారు ఆలోచించమనీ చెప్పాను.

కాని ఆయన చాలా ఆలో చించిన తరువాతనే ఆ నిశ్చయాని కొచ్చానని, ఇంక దాన్ని మార్చు కోననీ చెప్పాడు. నేను ఏదైతే అది అవుతుందని భగవంతునిపై భారంవేసి రాఘవయ్యగారి ఇంటి ఎడ్రసు ఇచ్చి పంపాను.

వెళ్ళేముందు ఈ విషయాలేమీ నీతో చెప్పవద్దని చెప్పాను. నీది సున్నితమైన హృదయం. దీనికి తట్టుకోలేకపోవడమే కాకుండా ఒకవైపు నేను దీదరికంతో బాధ పడుతూ ఉంటే నీవు వివాహం చేసుకుని సుఖించడానికి ఏమాత్రం ఒప్పుకోవని నాకు తెలుసు. అందు కనే ఏదో సాకు కల్పించి నేనిక్కడ సుఖంగానే ఉన్నట్లు నీకు నచ్చచెప్ప మని చెప్పి పంపాను.

నీకు ఒక అనుమానం రావచ్చు. అంత ఉదారత కలవాడు భాను మూర్తి, నాకు ఏదైనా ఒక పెద్ద ఉద్యోగం యిచ్చి తన సహృదయ తను చూపలేక పోయాడా అని.

నిజమే ఆయన దానికి ప్రయ త్నం చేయబోయారు. కాని నేనే అడ్డు చెప్పాను. అప్పటికే ఆఫీసులో గుసగుసలు ఎక్కువ అయినాయి. అదీగాక, నేను ఎన్నెన్నో అను కున్నాను. అనుకున్న వేవీ సాధించ లేకపోయాను. ఈ విషయంలో నైనా నన్ను ప్రయత్నించ నివ్వ మన్నాను. మన బంధుత్వరీత్యా కాక నా స్వయం కృషివల్ల అభివృద్ధి లోకి రానివ్వమని కోరాను. ఆయన కూడా అర్థం చేసకుని మౌనం వహించారు.

వివాహం అయిన తరువాత కూడా నీకు నా ముఖం చూప డానికి ఇష్టంలేకనే ప్రయత్న పూర్వకంగా ఏవేవో సాకులు కల్పిం చాను. భానుమూర్తిగారు ప్రయ త్నించి, ఏలూరులో ఉన్న బ్రాంచి ఆఫీసుకు బదిలీ చేయించారు. ఎక్క డున్నా నీవు క్షేమంగా ఉండాలనే నా కోరిక. అంతకన్నా నా కావ ల్సిందిలేదు."

చెప్పుతూ చెప్పుతూ ఆగాడు రమణ.

సుగుణకి ఏదో కథ వింటున్న ట్లుంది. మూగదానిలా కూర్చుండి పోయింది.




రమణ మళ్ళా అన్నాడు.

'చెల్లీ! ఉట్టి కెగరలేని అవ్వ స్వర్గాని కెగుర్తానందిట!' నావి అన్నీ తాహతుకు మించిన ఆశయాలు. ఆశయాలుండడం మానవ సహజం. కాని ఆశయ సాధనకి తగ్గ అవకాశం కోసం ఎదురు చూడడం కాకుండా, కలిసి వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం వివేకవంతుని లక్షణం.

ఆశయాలతోబాటు అన్నీ అవకాశాలు కల భానుమూర్తిగారిని నా బావగారిగా పిల్చుకుందుకు సిగ్గుపడుతూనే గర్వపడుతున్నాను."

"ఏమండోయ్ బావగారూ! మీ రట్లా ఉబ్బేశారంటే ఈ గుమ్మాలు పెద్దవి చేయించాలి! అది అట్లా ఉంచి, ఇది మన ఇల్లు. ఆఫీసు కాదు. అందుచేత గార్లు, గీర్లు అనవసరం."

అంటూ నవ్వేశాడు భానుమూర్తి.

కళ్ళలో ఆనందబాష్పాలు తొణికిసలాడగా కృతజ్ఞతా పూర్వకంగా భానుమూర్తివంక చూశాడు... ... సాధారణ మానవుడు రమణ.

□□□